

జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- భగవంతుణ్ణి చేరడానికి.. వేయవలసింది ఒక్క అడుగే..

  కానీ ముందుకు కాదు, బయటకు కాదు., **లోపలికి** ...

- ధ్యానాన్ని ఎలా మొదలు పెడతావో... అది నీ సమస్య.,

  ధ్యానం మొదలైందా... ఇక సమస్యలన్నింటికీ అదే పరిష్కారం .

- **ధ్యానము** కొత్తగా ఏమీ ఇవ్వదు.,

  అది కేవలం అడ్డంకులను తొలగించి స్వస్వరూపాన్ని వీక్షింప చేస్తుంది.

- ❖ ద్వైతంలో అద్వైతం ఉంటుంది. అద్వైతంలో ద్వైతం ఉండదు.

  ఆభరణంలో బంగారం ఉంటుంది. బంగారంలో ఆభరణం ఉండదు.

- దాని గురించి చెప్పినవాడు... దానిని చూడలేదు.

  దానిని చూచినవాడు... దానిని గురించి చెప్పలేదు.

- జీవుని తపస్సు '**ఏకం**' (యోగం) వైపుకు.

  దేవుని తపస్సు '**అనేకం**' (ప్రపంచం) వైపుకు.

- నేను ఈ '**దేహ పదార్థం మాత్రమే**' అని భావన ఉన్నంత వరకు,

  ఎవరికైనా **సందేహాలు** తప్పవు